## 5.3. ఓపెన్ ఆఫీస్ ప్రజంటేషన్ (Impress)

ప్రజంటేషన్ అనేది కొన్ని స్లైడ్లు లేదా కొన్ని పేజీల సముదాయం. పేజీలలో లేదా స్లైడు లో బొమ్మలుగాని, టేబుళ్ళుగాని, గ్రాఫులు లేదా ఏదయినా సమాచారం ద్వారా మన భావాలను స్పష్టంగా తెలియజేయటం వీలవుతుంది. ఒక్కసారి గనుక మీరు పేజీలను తయారుచేసి స్లైడ్లుగా ఆర్గనైజ్ చేయటం వస్తే మీరు ఏదయినా ప్రజంటేషన్ రూపంలో చేయగలరు.


### 5.3.1. Create a new presentation (కొత్త ప్రజంటేషన్ చేయడం)

క్రియేట్ అనే ఐకాన్ పై క్లిక్ చేయగానే మనకు ఆటోప్రజంటేషన్ అనే స్క్రీన్ కనిపిస్తుంది. అందులో మూడు ఆప్షన్లు ఉంటాయి.

1. empty presentation
2. from template
3. open existing presentation


రెండవ ఆప్షన్ సెలక్ట్ చేసుకున్నామనుకోండి. దీనిలో కొన్ని కామన్ ప్రజంటేషన్లు ముందుగానే తయారుచేయబడి వుంటాయి. అందులో మనకు అనవసరము అనుకున్నది తొలగించుకోవచ్చును. కావలసినది చేర్చవచ్చు. ఈ ఆప్షన్ అయితే క్రొత్తవారికి మార్గదర్శకంగా వుంటుంది. మనం సెలక్ట్ చేసుకున్న ప్రజంటేషన్ ఎలావుంటుందో ప్రక్కనే వున్న ప్రివ్యూలో చూడవచ్చు.

ఇపుడు మనం రెండవ ఆప్షన్ అయిన టెంప్లేట్ ద్వారా కొత్త ప్రజంటేషన్ తయారుచేద్దాము.



పై స్క్రీన్‌లో చూపించిన విధంగా from template ను సెలక్ట్ చేసి next బటన్ పై క్లిక్ చేయండి.

5.3.2. Creating a text based slide (టెక్ట్స్ కలిగియున్న స్లైడ తయారుచేయడు)





కొత్త స్లైడు పేరు type అని ఇవ్వండి. తరువాత పై చిత్రంలోమూడవది సెలక్ట్ చేసుకొని ok బటన్ క్లిక్ చేయండి.


బాక్‌గ్రవుండు కావాలనుకుంటే display క్రింద రైట్ మార్కు చేయండి. ఓకె బటన్ నొక్కండి.

## 5.3.3. Building numbered or bulleted lists
## బుల్లెట్లు నంబర్లు ఇవ్వడం :

మూడవటెంప్లేట్ సెలక్ట్ చేసుకుని అందులో బుల్లెట్ ఎదురుగా టైపు చేసుకుంటూ వెళ్ళడమే. మనం ఎంటర్ నొక్కగనే క్రింద మరో బుల్లెట్ వస్తుంది. దానికెదురుగా టైపు చేయాలి.




ఫార్మాట్ మెనూ నుండి బుల్లెట్, నంబర్ ద్వారా మనకు కావలసిన విధంగా , నంబర్లు బుల్లెట్ సెలక్ట్ చేసు కోవచ్చు.




## 5.3.4. Text formatting and layout టెక్ట్స్ ఫార్మాటింగ్ లేఅవుట్




ముందుగా దేని ఫాంటు మార్చాలనుకున్నామో సెలక్ట్ చేయాలి. తరువాత ఈ ఐకాన్ ద్వారా కావలసిన ఫాంటు సెలక్ట్ చేసుకోవచ్చు.




ముందుగా దేన్నయితే బోల్డ్ చేయాలనుకున్నామో సెలక్ట్ చేయాలి. తరువాత ఈ ఐకాన్‌మీద క్లిక్ చేస్తే మనం సెలక్ట్ చేసినది బోల్డ్‌లో కనిపిస్తుంది.

ముందుగా దేన్నయితే ఇటాలిక్‌లో మార్చాలనుకున్నామో సెలక్ట్ చేయాలి. తరువాత ఈ ఐకాన్‌మీద క్లిక్ చేస్తే మనం సెలక్ట్ చేసినది ఇటాలిక్‌లో కనిపిస్తుంది.

ఈ ఐకాన్ ఉపయోగించి మనకు కావలసిన పదములు, లేదా వాక్యము అండర్ లైను చేయవచ్చు.


ఫాంటు కలర్‌ను సెలక్ట్ చేయుటః ఈ ఐకాన్ ఉపయోగించి ఫాంటు కలర్ మార్చవచ్చు.


లెఫ్ట్ అలైన్‌మెంట్ ః మనం సెలక్ట్ చేసిన లైను లేదా పారాగ్రాఫు లెఫ్ట్ అలైన్‌మెంట్ చేయడానికి ఈ ఐకాన్‌ను ఉపయోగించాలి.

**రైట్ అలైన్‌మెంట్** ః మనం సెలక్ట్ చేసిన లైను లేదా పారాగ్రాఫు రైట్ అలైన్‌మెంట్ చేయడానికి ఈ ఐకాన్‌ను ఉపయోగించాలి.


సెంటర్ అలైన్‌మెంట్ ః మనం సెలక్ట్ చేసిన లైను లేదా పారాగ్రాఫు సెంటర్‌అలైన్‌మెంట్ చేయడానికి ఈ ఐకాన్‌ను ఉపయోగించాలి.


జస్టిఫై అలైన్‌మెంట్ ః మనం సెలక్ట్ చేసిన లైను లేదా పారాగ్రాఫు జస్టిఫైలో కనిపించాలంటే ఈ ఐకాన్ ఉపయోగించాలి.






ఫార్మాట్ మెనూ లో Character... పై క్లిక్ చేయుటం ద్వారా క్రింది బాక్స్ కనిపిస్తుంది. దీనిద్వారా కూడా ఫాంటు సైజు, ఫాంటు మార్చవచ్చును. ఫాంటు ఎఫెక్ట్, పొజిషన్ బటన్లు క్లిక్ చేసి మనకు కావలసిన విధంగా ఫాంటు ఎఫెక్ట్, పొజిషన్ మార్చవచ్చును. బాక్స్ క్రింద వున్న వ్యూ లో మనం ఎఫెక్ట్ ఎలావుంటుందో చూడవచ్చు.







ఫార్మాట్ మెనూలో Paragraph... ఐకాన్ క్లిక్ చేస్తే క్రింది బాక్స్ కనిపిస్తుంది. దీనిలో ఉన్న ఆప్షన్లద్వారా పేరాగ్రాఫ్ కు సంబంధించి లైనుల మధ్య ఖాళీ, ఇండెంట్ టాబ్, అలైన్‌మెంట్ మనకు కావలసిన విధంగా మార్చుకోవచ్చును.


## 5.3.5. Building graphical slides గ్రాఫికల్ స్లైడు తయారుచేయుటః

Slide... ఇన్సర్ట్ మెనూలోని ఈ ఐకాన్ పై క్లిక్ చేస్తే ఈ క్రింది బాక్స్ కనిపిస్తుంది.




## 5.3.6. Inserting Images

పై స్క్రీన్‌లో టైటిల్, క్లిప్‌ఆర్ట్,టెక్ట్స్ క్లిక్ చేసి ఓకే బటన్ నొక్కగానే మరొక స్క్రీన్ ఇలా వస్తుంది.




పై చిత్రంలో బొమ్మ వద్ద డబుల్ క్లిక్ చేస్తే క్రింది స్క్రీన్ వస్తుంది. దీనిద్వారా మనకు కావలసిన బొమ్మ స్లైడ్‌లో చేర్చవచ్చును.





## 5.3.7. Moving and resizing items

బొమ్మను ఒకచోట నుండి మరొక చోటకు తరలించడం, సైజు మార్చుటకు బొమ్మమీద క్లిక్‌చేసి వుంచి మౌస్‌ను కదలిస్తూ మనకు కావలసిన చోటుకు జరపవచ్చును.

### Resizing objects


బొమ్మ సైజును మార్చుటకు బొమ్మమీద క్లిక్ చేయండి. క్రింది చిత్రంలో చూపించినవిధంగా బొమ్మ చుట్టూ హాండిల్స్ కనిపిస్తాయి. ఆ హాండిల్స్ మీద మౌస్‌క్లిక్‌చేసివుంచి మౌస్‌ను లాగుతూ కావలసిన సైజుకు తేవచ్చు.




## 5.3.8. Inserting images from the gallery

గాలరినుండి చిత్రములను చేర్చుటః క్రింది చిత్రంలో చూపించినవిధంగా గాలరీ బటన్ పై 

క్లిక్ చేయండి. గాలరీ విండో కనిపిస్తుంది. ఎడమ ప్రక్క కనిపిస్తున్న విండోలో గాలరీల **జాబితా** కనిపిస్తుంది. ఒక్కోటి క్లిక్ చేస్తూపోతుంటే దానిప్రక్క విండోలో ఆ గాలరీలో ఉన్న చిత్రాలు కనిపిస్తాయి. మనకు కావలసినదానిపై క్లిక్ చేసివుంచి స్లైడుపైకి మౌస్‌ను లాగి వదిలితే ఆ చిత్రం స్లైడులో కాపీ అవుతుంది.





## 5.3.9. Duplicating items

**చిత్రములను డూప్లికేట్ చేయడం :** బొమ్మ లేదా చిత్రాన్ని కాపి చేసి పేస్ట్ చేయండి. మీకు కావలసిన చోటకు దానిని జరపండి.




## 5.3.10. Aligning items


**అలైన్ చేయడం :** ముందుగా అలైన్ చేయవలసిన వాటిని సెలక్ట్ చేయండి. వాటిలో ఏదో ఒక దానిపై రైట్ క్లిక్ చేయండి. వచ్చిన మెనూ నుండి అలైన్‌మెంట్ ఆప్షన్‌ను సెలక్ట్ చేయండి. ఇందులో రైట్ అలైన్‌మెంటు, లెఫ్ట్ అలైన్‌మెంటు మొదలగు ఆప్షన్లు ఉంటాయి. మనకు కావలసిన విధంగా అలైను చేసుకోవచ్చును.




## 5.3.11. Modifying the stacking order

## స్టేకింగ్‌క్రమాన్ని మార్పులుచేర్పులు చేయుటః

మనం ఇమేజ్‌లను(చిత్రాలను) స్లైడ్‌లో కాపి చేసినపుడు ఒకదానిమీద మరొకటి వచ్చియుంటుంది. మనం కొత్త ఇమేజ్‌ని కాపిచేసిన ప్రతిసారి కొత్త ఇమేజ్ పాతవాటిపై వచ్చి వుంటుంది.





ఒక ఆబ్జక్ట్ మీద రైట్ క్లిక్ చేయండి. పాపప్ మెనూలోని అరేంజి ని సెలక్ట్ చేయండి. బ్రింగ్ టు ఫ్రంట్ నొక్కండి. ఈ ఆబ్జక్ట్ అన్నింటికంటే పైకి వస్తుంది.

Send Backward సెండ్ టు బాక్ క్లిక్ చేస్తే ఆ ఆబ్జక్ట్ అన్నింటికంటే వెనుకకు వెళుతుంది. బ్రింగ్ఫార్వార్డ్ క్లిక్ చేస్తే ఒక లేయర్పైకి వస్తుంది.


Bring Forward బ్రింగ్బాక్వర్డ్ క్లిక్ చేస్తే ఒక లేయర్వెనుకకు వెళుతుంది.

In Front of Object , Behind Object ఇవి కూడా పై కమాండ్ల మాదిరిగానే పనిచేస్తాయి.




## 5.3.12. Working with groups


Group **గూపు తయారుచేయడం :** మనం వేటినయితే గ్రూపుగా చేయాలనుకున్నామో ఒక్కొదానిమీద క్లిక్ చేసి షిఫ్ట్ నొక్కి పెట్టాలి, తరువాత ఒక్కోదానిపై క్లిక్ చేసుకుంటూ పోవాలి. తరువాత ఏదేని ఒకదానిపై రైట్ క్లిక్ చేసి గ్రూపు కమాండ్‌ను సెలక్ట్ చేయాలి. ఇపుడు మనం సెలక్ట్ **చేసినవన్నీ** ఒక గ్రూపుగా ఏర్పడినట్లే. ఒకచోటినుండి వేరొక చోటకు జరపితే అన్ని ఒకేసారి జరుగుతాయి. మనం వివిడిగా జరుపనవసరం లేదు.




Ungroup ఇదే విధంగా మనం గ్రూపు చేసినవాటిని అన్‌గ్రూపు చేయాలంటే గ్రూపు మీద రైట్‌క్లిక్ చేసి అన్‌గ్రూపు సెలక్ట్ చేస్తే చాలు.

## 5.3.13. Flipping objects


ఫ్లిప్ చేయుటః మనం ఒక object ను తలక్రిందులుగా గాని కుడివైపు ముఖం ఉన్నదానిని ఎడమవైపు ముఖం ఉండునట్లు చేయడానికి ఫ్లిప్ అంటారు. మనం దేనినయితే ఫ్లిప్ చేయాలనుకున్నామో సెలక్ట్ చేసి దానిమీద రైట్ క్లిక్ చేసి ఫ్లిప్ కమాండ్ మీద క్లిక్ చేయాలి. నిలువుగా ఫ్లిప్ చేయాలనుకుంటే vertically పై క్లిక్ చేయాలి, అడ్డముగా ఫ్లిప్ చేయాలనుకుంటే horizontally పై క్లిక్ చేయాలి.




## 5.3.14. Rotating objects


**object ను త్రిప్పుట**

మనం టైపు చేసిన మాటర్ లేదా object ను మనకు కావలసిన విధముగా త్రిప్పుటకు ముందుగా ఏదయితే త్రిప్పాలనుకుంటున్నామో సెలక్ట్ చేయాలి. తరువాత ఐకాన్ పై క్లిక్ చేయండి . క్రింది చిత్రములో చూపించిన విధంగా object చుట్టూ వున్న ఏదయినా ఒక హాండిల్‌పై క్లిక్‌చేసివుంచి మనకు కావలసిన విధముగా తిప్ప వచ్చును.





## 5.3.15. Creating simple shapes

మనం క్రింద పటంలో చూపినట్లు చతురస్రం, దీర్ఘచతురస్రం మొదలగునవి గీయవచ్చు.




# 5.3.16. Filling shapes


మనం గీసిన చతురస్రం, దీర్ఘచతురస్రం, వృత్తం మొదలగు వాటిని కావలసిన రంగుతో నింపవచ్చును. ఈ క్రింది పటము చూస్తే అర్థమవుతుంది. మనం దేనిని రంగుతో నింపాలనుకున్నామో సెలక్ట్ చేయాలి. తరువాత మనకు కావలసిన రంగు సెలక్ట్ చేసుకుని క్లిక్ చేస్తే సరి.






## 5.3.17.Modifying shape outlines అవుట్ లైనులను మార్చుట



మనం గీసిన ఆకారముల యొక్క అవుట్‌లైను స్టైల్‌ను మార్చుకోవచ్చును. అవుట్‌లైను కలర్‌కూడా మార్చ వచ్చును. దానికొరకు బొమ్మ, లేదా ఆకారము మీద రైట్ క్లిక్ చేసి ఎడిట్ స్టైల్ మీద క్లిక్ చేయాలి. అపుడు ఈ క్రింది బాక్సు కనిపిస్తుంది.




పై పటంలోచూపించిన విధముగా స్టైల్ క్రింద వున్న బాక్సులో రకరకాల లైన్ల స్టైల్స్ వుంటాయి. మనకు కావలసిన దానిని సెలక్ట్ చేసుకోవచ్చు. దాని క్రింద కలర్ బాక్సు వున్నది. అందులో మనకు కావలసిన కలర్ సెలక్ట్ చేసుకోవచ్చు. దాని క్రింద విడ్త్ బాక్సు వున్నది. అందులో లైను వెడల్పు, మందం ఎంత వుండాలో సెలక్ట్ చేసుకోవచ్చు. ఇవే కాకుండా పై పటం గమనిస్తే ఇంకా చాలా ఆప్షన్లు కనిపిస్తాయి.వాటిని ఉపయోగించుకొని మనకు కావలసిన విధముగా మార్పులు చేర్పులు చేసుకోవచ్చును. తరువాత ఓకే బటన్ నొక్కాలి. మనకు, సెలక్ట్ చేసిన అవుట్‌లైను కనిపించదు. ఇపుడు మనం చేసిన అవుట్ లైను స్టైల్ చూడాలంటే ఈ ఐకాన్ మీద క్లిక్ చేస్తే క్రింది చిత్రంలో చూపించిన విధంగా అవుట్ లైను కనిపిస్తుంది. మరల పూర్వస్థితి రావాలంటే ఈ  ఐకాన్ మీద క్లిక్ చేయాలి.




## 5.3.18. Viewing a presentation

మనం చేసిన ప్రజంటేషన్ కంప్యూటర్ తెరపై చూడాలంటే క్రింది చిత్రంలో చూపించినట్లు స్లైడ్ షో మెనూ లోని స్లైడ్ షో మీద క్లిక్ చేయాలి. లేదా F9 నొక్కాలి. స్లైడ్ షో నుండి బయటకు రావాలంటే ఎస్కేప్ బటన్ నొక్కవలెను.

